కర్నాటక ప్రభుత్వం

# పసిడి తెలుగు

## అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

# 4

భాగం - 1

# నాల్గవ తరగతి

**Fourth Standard**

## Telugu First Language

పరిష్కృత ప్రతి

**(Revised)**

@KTBS
NOT TO BE REPUBLISHED

**KARNATAKA TEXT BOOK SOCIETY (R.)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

# Preface

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which inturn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and 5th to 10th there are three core subjects namely mathematics, science and social science.

**NCF - 2005 has a number of special features and they are:**

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- learning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- making education relevant to the present and future needs.
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- making the child the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely Constructive approach, Spiral approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

The most important objectives of teaching language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. Along with the inculcation of these skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers in helping the Text Book Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The textbook society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

**Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

**Prof. G. S. Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

NOT TO BE REPUBLISHED
© KTBS

# ముందుమాట

కర్నాటక ప్రభుత్వం 2010- 2011 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని పాఠశాలల్లో కన్నడ, తెలుగు, తమిళం, హింది, మరాఠి, ఉర్దూ భాషల్లో రంగురంగుల చిత్రాలతో, సరళమైన భాషలో, సులభమైన శైలిలో నూతన ప్రణాళికతో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెడుతూంది. జాతీయ పాఠ్యప్రణాళికా చట్టం 2005 లో ఏర్పరిచిన సూచనలకు అనుగుణంగా ఈ పాఠ్యపుస్తకాలు రూపించబడ్డాయి. కర్నాటక పాఠ్యపుస్తక సంఘం సమన్వయకర్త శ్రీ. జి ఎస్. మూడంబడత్తాయ సారథ్యంలో పాఠ్యపుస్తక రచనా సమితులు ఏర్పడ్డాయి.

జాతీయ పాఠ్యప్రణాళికా నియమావళి ప్రకారం విద్యార్థుల్లో లింగభేదం, కులమత భేదం, ఆర్థిక అంతస్థుల భేదం వగైరా విభిన్నకర ధోరణులను తోసిపుచ్చి, జాతీయతా స్ఫూర్తి కలిగించే విధంగా పాఠాలు రూపొందింపబడ్డాయి.

ఈ పాఠ్యసహిత అభ్యాస పుస్తకంలో కనీస అభ్యాసన స్థాయిలను అనుసరించి, పట్టిక ఆధారంగా సామర్థ్యాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పాఠ్యపుస్తకం లోని పాఠాలు పిల్లల్లో భాష పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగిస్తాయి.

పిల్లల్లో వినడం, మాట్లాడటం, చదవడం, రాసే సామర్థ్యాల్ని పెంపొందించే విధంగా పాఠాలు రూపించబడ్డాయి. తెలుగు భాష నుడికారం, తెలుగు సంస్కృతి పరిమళం పాఠాల్లో చక్కగా వ్యక్తమవుతుంది కూడా. అంతేకాదు, కర్నాటక రాష్ట్ర సాహిత్య సంస్కృతీ పరిచయం కలిగేలా ఒకటి, రెండు పాఠాలు కూడ కూర్చబడ్డాయి.

ఈ పాఠ్యపుస్తక రచనలో మనస్ఫూర్తిగా తోడ్పడిన కర్నాటక పాఠ్యపుస్తక సంఘం (రి) సమన్వయకర్త శ్రీ. జి. ఎస్. మూడంబడత్తాయగారికి, సహాయ నిర్దేశకురాలు శ్రీమతి చంద్రకళగారికి, స్నేహహస్తం అందించిన పాఠ్యపుస్తక సమితి సభ్యులకు మనసారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

- ఘట్టమరాజు అశ్వత్థనారాయణ
అధ్యక్షరు

NOT TO BE REPUBLISHED @KTBS

# TEXT BOOK COMMITTEE

**Chairperson** : **Sri Ghattamaraju Aswathanarayana**; Prof. (Rtd)
No. 49, 'Srigiri' College Teachers Layout,
Banashankari 3rd stage, Bengaluru - 85

**Members** : **Sri G. Ravindra Reddy;** H.M, Govt-Telugu Hr.Pr1.
School, O.P.H. Road, Shivajinagar, Bengaluru - 01

**Smt. R.S. Usha Rani;** A.M, Govt. Telugu Hr. Pr1.
School, Murphy Town, Ulsoor, Bengaluru - 08

**Smt.V. Jyothirmayi**. A.M, Govt. Telugu Hr. Pr1.
School, Kamakshamma layout, Yelahanka,
Bengaluru - 64

**Smt. B. Sharmila Reddy**. A.M, Govt. Telugu Hr.
Pr1. School, Viveknagar, Bengaluru-47.

**Scruitiniser** : **Dr. M. Ramanatham Naidu,** HOD of Telugu,
Karnataka state Open University,
Manasagangotri, Mysuru-06

**Artist** : **Smt. S. Manjula;** Drawing teacher, Karnataka
High school, Tendekere, K.R. Pet (T), Mandya (D).

**Chief Co-ordinator** : **Prof. G. S. Mudambadithaya**; Curriculum
Revision and Text Book Preparation, Karnataka
Text Book Society(R.), Bengaluru -85.

**Chief Advisors** : **Sri Nagendra Kumar**, Managing Director,
Karnataka Text Book Society (R.) Bengaluru -85.
: **Sri Panduranga,** Deputy Director(in charge),
Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Program Co-ordinator** : **Smt. Chandrakala,** A.D.P.I, Karnataka
Text Book Society(R.), Bengaluru -85.

@KTBS NOT TO BE REPUBLISHED

## ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

©KTBS
NOT TO BE REPUBLISHED

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**(ಎಂ.ಪಿ. ಮಾದೇಗೌಡ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

**(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

NOT TO BE REPUBLISHED @KTBS

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ನಿವೃತ್ತ ತೆಲುಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ,** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ),ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ ಎಂ. ಡಿ. ಉಷಾ,** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀ ಶಂಕರೇ ಗೌಡ. ಎಲ್** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

NOT TO BE REPUBLISHED © KTBS

# విషయ సూచిక

U5N5G8


| క్రమసంఖ్య | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 1 | బాలల దినోత్సవం (సంభాషణ) | 1 |
| 2 | అమరజీవి | 7 |
| 3 | వ్యక్తిగత శుభ్రత (సంభాషణ) | 11 |
| 4 | పొడుపు కథలు | 18 |
| 5 | ఉపకారం | 22 |
| 6 | ఉత్తమ జంతువు | 27 |
| 7 | నీతి పద్యాలు | 33 |
| 8 | కంప్యూటర్ | 39 |
| 9 | వన్య సంరక్షణ (సంభాషణ) | 43 |


@KTBS
NOT TO BE REPUBLISHED



# 1. బాలల దినోత్సవం

B5S3H4

బడిగంట కొట్టారు. పిల్లలందరూ తరగతి గదుల్లోకి వెళ్ళారు. 4వ తరగతి గదిలో పిల్లలందరూ గలగలా మాట్లాడుతున్నారు. అంతలో మాష్టారు వచ్చారు. పిల్లలందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.



మాష్టారు : పిల్లలూ! హాజరు పలకండి.
(పిల్లలందరూ హాజరు పలికారు)

మాష్టారు : పిల్లలూ, ఈ రోజు తేదీ ఎంత?

పిల్లలు : నవంబర్, 14 మాష్టారూ!

మాష్టారు : సుధా! ఈ రోజు , 'బాలల దినోత్సవం.'

గోపి : బాలల దినోత్సవం ఈ రోజే ఎందుకు జరుపుకోవాలి సార్?

మాష్టారు : చెప్తా! మన మొదటి ప్రధానమంత్రి ఎవరో తెలుసా?

సుమ : ఓ! తెలుసు. జవహర్‌లాల్ నెహ్రూగారు. ఈ రోజు ఆయన పుట్టిన రోజు.

మాష్టారు : బాగా గుర్తుంచుకున్నావు. ఇంకా ఆయన గూర్చి ఏమైనా తెలుసా?

చరణ్ : తెలియదు మాష్టారు, చెప్పండి.

మాష్టారు : నెహ్రూగారికి చిన్నపిల్లలంటే చాలా ఇష్టం. ఆయన తీరిక సమయాల్లో ఎప్పుడూ చిన్న పిల్లలతోనే గడిపేవారు. అందుచేత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా జరుపు కొంటాం.

శోభ : ఆయన చిన్నప్పుడు ఎక్కడ ఉండేవారు మాష్టారు?

మాష్టారు : అలహాబాద్ నగరంలో ఉండేవారు. అక్కడ వాళ్ళువుండే ఇంటికి 'ఆనంద భవనం' అని పేరు.

©KTBS NOT TO BE REPUBLISHED

సుధ : ఆయన పుట్టిన తేది పూర్తిగా చెప్పండి మాష్టారు?

మాష్టారు : 1889 వ సంవత్సరం నవంబరు 14వ తేది.

గోపి : నెహ్రూగారి తల్లిదండ్రుల పేర్లేమిటి మాష్టారు?

మాష్టారు : ఆయన తల్లి పేరు స్వరూపరాణి, తండ్రిపేరు మోతీలాల్ నెహ్రూ.

సుమ : జవహర్ అంటే ఏమిటో చెప్పండి మాష్టారు?

మాష్టారు : జవహర్ అంటే 'రత్నం' అని అర్థం. నెహ్రూ పూర్వీకుల ఇల్లు కాశ్మీరులో ఓ కాలువ గట్టున ఉండేది. అరబ్బీ భాషలో కాలువను 'నహర్' అని అంటారు. నహర్ ఒడ్డున ఉండటం వల్ల వాళ్లని నహర్లని, క్రమంగా ఆ పదమే నెహ్రూగా వాడుకలోనికి వచ్చింది.

చరణ్ : వాళ్ళమ్మ నాన్నలకి సంతానం నెహ్రూ ఒక్కరేనా?

మాష్టారు : కాదు, అతనికి ఇద్దరు చెల్లెళ్ళు వున్నారు. వాళ్ల పేర్లేమిటో తెలుసా? విజయలక్ష్మీ పండిత్, కృష్ణా హతీ సింగ్.

శోభ : ఆయన ఎక్కడ చదువుకున్నారు మాష్టారు?

మాష్టారు : లండన్‌లో బార్ ఎట్‌లా న్యాయశాస్త్రం చదువుకొన్నారు. ఆయన 1917లో కమలాదేవిని పెళ్ళి చేసుకొన్నారు. వీళ్ల కూతురే ఇందిర.

సుధ : ఆయన మనదేశానికి ప్రధాని ఎలా అయ్యారు మాష్టారు?

మాష్టారు : గాంధీజీ అనుచరుడిగా, దేశస్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్ళారు. గాంధీ నెహ్రూలాంటి గొప్పవాళ్ళ కృషి వల్ల మనకు 1947, ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది. మనదేశాన్ని చక్కగా పాలించగల సామర్థ్యం ఉన్నందువల్ల నెహ్రూగారిని ప్రధాన మంత్రిగా ఎన్నుకొన్నారు. ఆయన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' అనే పుస్తకాన్ని రచించారు.

పిల్లలందరూ : మాకు ఆయన గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ఉంది మాష్టారు.

©KTBS NOT TO BE REPUBLISHED

మాష్టారు : ఆయన 1964 మే 27న ఢిల్లీలో కీర్తిశేషులయ్యారు. ఆయన ప్రపంచ శాంతికి ఎంతో కృషి చేశారు. అందుకే నెహ్రూగారిని 'శాంతిదూత' అని పిలుస్తారు. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం. అందుకే ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా జరుపుకొంటాం.

పిల్లలు : మాష్టారూ! నెహ్రూగారి గురించి చాలా విషయాలు తెలుసుకొన్నాం. మాకు చాలా ఆనందంగా ఉంది.

మాష్టారు : మీరు కూడా నెహ్రూగారి లాగా చక్కగా చదువుకొని పైకి రావాలి. తల్లిదండ్రులకు, దేశానికి పేరు తేవాలి.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

### 1. కొత్తపదాలు

నిశ్శబ్దం, దినోత్సవం, ఆనందభవనం, తల్లిదండ్రులు, అరబ్బీ, జవహర్, ప్రధాని, న్యాయశాస్త్రం, స్వాతంత్ర్యం, కీర్తిశేషులు, ప్రపంచశాంతి, శాంతిదూత, ఉద్యమం, కృషి.

### 2. కఠినపదాలకు అర్థాలు

| | | |
|---|---|---|
| ఆనందం | = | సంతోషం |
| జవహర్ | = | రత్నం |
| నహర్ | = | కాలువ |
| సంతానం | = | పిల్లలు |
| కీర్తిశేషులు | = | మరణించినవారు |
| ఉత్సవం | = | పండుగ |
| చురుగ్గా | = | ఉత్సాహంగా |
| సామర్థ్యం | = | శక్తి, నేర్పు |

**3. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

(నహర్, రత్నం, బాలల దినోత్సవం, పిల్లలు)

1. నవంబర్ 14వ తేదీన .................. జరుపుకొంటాం.
2. జవహర్ అంటే ..................
3. నెహ్రూగారికి .................. అంటే చాలా ఇష్టం.
4. అరబ్బీ భాషలో కాలువను .................. అంటారు.

**4. కింది పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

నిశ్శబ్దం, శాంతిదూత, పుట్టిన రోజు, ఇష్టం, ఆనందం.

**5. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. మన దేశానికి మొదటి ప్రధాని ఎవరు?
2. నెహ్రూగారు ఎప్పుడు పుట్టారు?
3. నెహ్రూకు ఎవరంటే ఎక్కువ ఇష్టం?
4. బాలల దినోత్సవాన్ని ఏరోజు జరుపుకొంటారు?
5. నెహ్రూగారి తల్లిదండ్రులెవరు?
6. ఆయన ఎవరిని పెళ్ళి చేసుకొన్నారు?
7. నెహ్రూగారిని ఏమని పిలుస్తారు?

**6. జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| ఆగస్ట్, 15 | బాలల దినోత్సవం |
| నవంబర్, 14 | గాంధీ జయంతి |
| అక్టోబర్, 2 | గణతంత్రదినోత్సవం |
| జనవరి, 26 | స్వాతంత్ర్యదినోత్సవం |

© KTBS NOT TO BE REPUBLISHED

**7. వ్యతిరేక పదాలు రాయండి.**

1. జననం ×
2. సంతోషం ×
3. శాంతి ×
4. న్యాయం ×

**8. వచనాలు మార్చండి.**

1. విశేషాలు -
2. నగరం -
3. ఉద్యమం -
4. ఉత్సవం -
5. కార్యక్రమాలు -

**9. పురుష వాచక శబ్దాలకు స్త్రీ వాచక శబ్దాలను రాయండి.**

ఉదా: విధేయుడు - విధేయురాలు

1. ఉపాధ్యాయుడు -
2. స్నేహితుడు -
3. మిత్రుడు -
4. నాయకుడు -

**10. కింది పదాలను సవరించి సరిగ్గా రాయండి.**

1. స్వాతంత్రం
2. భారతదేషం
3. కీరిశేశులు
4. ఉపద్యాయులు
5. ఇంధిరాగాంధి

©KTBS NOT TO BE REPUBLISHED

11. మీ బడిలో బాలల దినోత్సవాన్ని ఎలా జరుపుకొన్నారో నాలుగు వాక్యాల్లో రాయండి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

✤✤✤✤✤

@KTBS
NOT TO BE REPUBLISHED

# 2. అమరజీవి

A1F7C3

ఎవరికోసం వారు బతికే మానవులు సామాన్యులు. అయితే పదిమంది బాగు కోసం పాటుపడే వాళ్లు మహనీయులు. తమ సుఖసంతోషాల్ని ప్రక్కన పెట్టి దేశంకోసం ప్రాణాలు అర్పించేవాళ్ళు అమరజీవులు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సంపాదించి పెట్టిన పొట్టి శ్రీరాములు మనందరికీ పూజ్యనీయులు.

పొట్టి శ్రీరాములు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ఆంధ్రరాష్ట్రానికై ప్రాణాలు అర్పించి అమరజీవిగా కీర్తి పొందారు. ఈయన నెల్లూరు జిల్లాలోని పడమటి పల్లె అనే గ్రామంలో 1901వ సంవత్సరం మార్చి 16వ తేదీన జన్మించారు. వీరి తల్లి మహాలక్ష్మమ్మ. తండ్రి గురవయ్య. శ్రీరాములు పాఠశాలవిద్య మద్రాసులో పూర్తి చేసుకొని బొంబాయిలో ఇంజనీరింగు చదివారు. తర్వాత రైల్వే ఉద్యోగంలో చేరారు.



శ్రీరాములు గాంధీజీ పిలుపునందుకొని ఉద్యోగం వదిలేసి, సబర్మతీ ఆశ్రమంలో చేరారు. అప్పటి నుండి ఆయన ''మానవ సేవయే మాధవ సేవ''గా భావించి గాంధీజీ అడుగు జాడల్లో నడిచారు. అనేక సత్యాగ్రహాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. నెల్లూరు జిల్లా మాలాపేట వేణుగోపాలస్వామి ఆలయంలో దళితుల ప్రవేశం కోసం నిరాహారదీక్ష పూని వారికి ప్రవేశం కల్పించారు.

1947 ఆగస్ట్ 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కాని, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడలేదు. ఆ సమయంలో స్వ రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమంలో పొట్టి శ్రీరాములుగారు పాల్గొన్నారు. 1952 అక్టోబరు 19న తేదీన మద్రాసులోని మైలాపూర్‌లో ఉద్యమకార్యకర్తగా నిరాహార దీక్ష చేపట్టారు.

NOT TO BE REPUBLISHED @KTBS

ఈ నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. 1952 డిసెంబరు 15వ తేదీన ఆశయం నెరవేరకుండానే పొట్టి శ్రీరాములు దివంగతులైనారు. పొట్టి శ్రీరాముల ఆత్మార్పణతో ప్రజలు ఆందోళన ప్రారంభించారు.

'పొట్టిశ్రీరాములు అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో చివరకు 1953 అక్టోబరు 1వ తేదీన ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. తర్వాత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా ఆంధ్రరాష్ట్రం తెలంగాణా ప్రాంతంతో కలుపుకొని 1956 నవంబరు 1వ తేదీన విశాలమైన ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. 2014వ సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా విభజించి గుర్తించారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలున్నాయి

తెలుగు జాతికోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములుగారు చిరస్మరణీయులు. ఆయన జ్ఞాపకార్థం హైదరాబాదులోని తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు. వారి ఆశయాలు, నిరాడంబరత, త్యాగబుద్ధి, సేవాతత్పరత అలవరచుకోవడమే మనం వారికిచ్చే నివాళి.

పరుల సేవలో తమ శరీరాల్ని బుగ్గి చేసుకున్న వారే అమర జీవులు.

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| జన్మించారు | = | పుట్టారు |
| దివంగతుడు | = | చనిపోయినవాడు |
| నిరశనవ్రతం | = | ఉపవాసం చేసే దీక్ష |
| సంస్మరణార్థం | = | జ్ఞాపకం కోసం |
| నినాదాలు | = | కేకలు, గట్టిగా అరచుట |
| నీరాజనం | = | హారతి, గౌరవం |
| నివాళి | = | గౌరవం |

© KTBS NOT TO BE REPUBLISHED

**2. కింది ప్రశ్నలకు ఒక్క మాటలో సమాధానాలు రాయండి.**

1. పొట్టి శ్రీరాములు ఏ గ్రామంలో జన్మించారు?
2. పొట్టి శ్రీరాములు ఏ ఆశ్రమంలో చేరారు?
3. పొట్టి శ్రీరాములు పాఠశాల విద్య ఎక్కడ పూర్తి చేశారు?
4. పొట్టి శ్రీరాములు ఏ ఉద్యమంలో పాల్గొన్నారు?
5. పొట్టి శ్రీరాములును ఏమని పిలుస్తారు?

**3. కింది ఖాళీలను పూర్తి చేయండి.**

1. బొంబాయిలో ...................... చదివారు.
2. వేణుగోపాల స్వామి ఆలయంలో ................ ప్రవేశం కల్పించారు.
3. పొట్టి శ్రీరాములు...................... న దివంగతులైనారు.
4. తెలుగు వారికోసం పొట్టి శ్రీరాములుగారు ప్రాణత్యాగం చేసి .........

@KTBS NOT TO BE REPUBLISHED

**4. కింది పదాల బహువచనాలు రాయండి.**

1. యోధుడు ............................
2. కుమారుడు ............................
3. పుత్రుడు ............................
4. శూరుడు ............................
5. అమరుడు ............................

**5. పట్టిక ఆధారంగా వాక్యాలు తయారు చేయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | పొట్టి శ్రీరాములు బొంబాయిలో | | ఏర్పాటయింది |
| 2. | పొట్టి శ్రీరాములు సత్యాగ్రహంలో | | చేరాడు |
| 3. | గాంధీజీ అడుగుజాడల్లో | | చదివాడు |
| 4. | ఆంధ్రప్రదేశ్ 1956లో | | నడిచాడు |

**6. కింది పదాలను సరిచేసి రాయండి.**

ఉదా: లురాశ్రీము - శ్రీరాములు

1. అరవిమజీ - ...........................
2. బతిర్మస - ...........................
3. ఇంనీరుజ - ...........................
4. నెరుల్లూ - ...........................
5. ఆర్పత్మాణ - ...........................

**7. కింది పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

1. రాష్ట్రం
2. ఆలయం
3. ఉద్యోగం
4. నీరాజనం

**8. కింది ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. పొట్టి శ్రీరాములుగారి తల్లి దండ్రులెవరు ?
2. ఆంధ్రరాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది ?
3. శ్రీరాములుగారి సంస్మరణార్థం ఏమి చేశారు ?

@KTBS NOT TO BE REPUBLISHED

# 3. వ్యక్తిగత శుభ్రత

J7N8U3

జి. తన్మయి రెడ్డి

(తాతయ్య తోటకు నీరుకట్టి, పశువులు మేపి, సాయంత్రం ఇంటికి చేరుకోగా, మనవరాలు మీనా పుస్తకాలు చెల్లాచెదురుగా పడేసి, దిగాలుగా వాకిట్లో కూర్చొని ఉంది)

తాత : మీనా! ఎందుకలా దిగాలుగా కూర్చున్నావు ?

మీనా : బడిలో అందరూ నన్ను ఎగతాళి చేశారు.

తాత : ఎందుకూ ?

మీనా : పాఠశాలలో విద్యార్థి నాయకురాలై ఉన్నా, ఆరోగ్యవారోత్సవాల్లో పక్కింటి సాయికి బహుమతి వచ్చింది. నాకు రాలేదని ఎగతాళి చేశారు.

తాత : నేను నిత్యం చెప్పేవాడిని, శుభ్రంగా ఉండి, క్రమశిక్షణతో మెలగాలని. నీవు నా మాటలు పట్టించుకున్నావా? చూడు నీ చింపిరి జుట్టు, మాసిన సమవస్త్రాలు ఇలా ఉంటే ఎవరైనా నవ్వరా! పక్కింటి సాయిని చూడు ఎంత చక్కగా, శుభ్రంగా ముచ్చటగా ఉన్నాడో?



మీనా : అందరూ సాయినే మెచ్చుకుంటారు. నాకంటే అతడు చక్కగా ఉన్నాడా తాతా ?

తాత : చక్కదనం అనేది వ్యక్తిగత శుభ్రతలోనే ఉంది. సాయి సమవస్త్రాలు మాయలేదు, జుట్టు చెదరలేదు. అద్దంలో చూసుకో! నీవెలా ఉన్నావో నీకే తెలుస్తుంది.

మీనా : (అద్దంలో చూసుకుని సిగ్గుపడుతూ) మీరు చెప్పింది నిజమే తాతా! నా చింపిరి జుట్టు, మాసిన సమవస్త్రాలు చూసి, తోటి పిల్లలు నన్ను ఎగతాళి చేశారు. నిజమే.

©KTBS NOT TO BE REPUBLISHED

తాత : ఆరోగ్యమంతా వ్యక్తిగత శుభ్రతలోనే ఉంటుంది. శుభ్రమైన దుస్తులు ఉత్సాహాన్ని కలిగిస్తాయి. శరీరం ఎంత శుభ్రంగా ఉంటే మనస్సు అంత చురుగ్గా ఉంటుంది. అప్పుడు చదువు కూడా బాగా వస్తుంది.

మీనా : ఇప్పటి నుండి తప్పకుండా మీ సలహాలు పాటిస్తాను. తాతయ్యా!

తాత : మీనా! నీ గోళ్లు చూడు ఎంత నల్లగా ఉన్నాయో? ఎందుకిలా మురికిగా పెంచుకుంటున్నావు?

మీనా : గోళ్లు పెంచుకుని రంగులు వేస్తే బాగుంటుందని పెంచుతున్నాను తాతయ్య!

తాత : నీవు పెంచుతున్న గోళ్లల్లో మట్టి చేరింది, గమనించావా? అది మనం తినే ఆహారంలో చేరుతుంది. దానివల్ల మన ఆరోగ్యం పాడవుతుంది. అందువల్ల ప్రతి ఆదివారం సెలవు కావడంతో ఆరోజు గోళ్లు కత్తిరించుకోవాలి.

మీనా : సరే, తాతయ్య! ఇక మీదట మీరు చెప్పినట్లే చేస్తాను.

తాత : మీనా! నీ శరీరమే కాదు. మీ పాఠశాల, మన ఇంటి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి.

మీనా : అవునా తాతయ్య! మా బడి పరిసరాలు పరిశుభ్రంగా లేవని, మా ప్రధానోపాధ్యాయులు కోప్పడ్డారు కూడా!

తాత : చూశావా! పెద్దవాళ్ళు ఎంతో అనుభవంతో చెబుతారు. పరిసరాలు శుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు ప్రబలుతాయి.

మీనా : అదెలా తాతయ్య?

తాత : మన పరిసరాల చుట్టూ మురికిగుంటలు, చెత్తా - చెదారం ఉంటే, దోమలు ఎక్కువై, వాటివల్ల ఎన్నో వ్యాధులు వస్తాయి.

మీనా : అందువల్లనే ఏమో తాతయ్యా! ఈ మధ్య మా తరగతిలో చాలామందికి విషజ్వరాలు వచ్చాయని పిల్లలు బడికి రాలేదు.

తాత : చూశావా? పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఏమవుతుందో?

@KTBS NOT TO BE REPUBLISHED




మీనా : అయితే, నేను ఇక నుంచి చక్కగా, శుభ్రంగా ఉంటాను. మా స్నేహితులతో కలిసి, బడి పరిసరాలు శుభ్రంగా ఉంచుతాను. అలాగే మన ఇంటి చుట్టు ప్రక్కల కూడా శుభ్రంగా ఉంచుతాను. మరి నాకు రాబోయే సంవత్సరం మాపాఠశాల ఆరోగ్య వారోత్సవాల్లో బహుమతి వస్తుందా తాతయ్యా?

తాత : ముందుగా నేను చెప్పినవన్నీ ఆచరించు. ఆపిమ్మట దేవుడి మీద భారం వేయి. సరే ఆకలవుతోంది. పద కాళ్ళు చేతులు కడుక్కొని ఇద్దరం భోజనం చేసి, విశ్రాంతి తీసుకుందాం!

(ఇద్దరూ కలిసి భోజనం చేసి, విశ్రాంతి కోసం వెళ్లుతారు).

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

వాకిలి = తలుపు

దిగాలు = బాధ, ఉత్సాహం లేకుండుట

ఎగతాళి = గేలి, అవమానం

వారోత్సవం = వారం రోజులు ఆచరించే పండుగ

© KTBS NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| జుట్టు | = | వెంట్రుకలు |
| పాటించుట | = | నడుచుకొనుట, ఆచరించుట |
| పిమ్మట | = | తరువాత |
| ప్రబలుట | = | ఎక్కువగుట |

**2. కింది పదాలను గట్టిగా చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| తోట | పుస్తకం | వారోత్సవం | బహుమతి | జుట్టు |
| సమవస్త్రం | చక్కదనం | అద్దం | ఎగతాళి | గోళ్లు |
| విషజ్వరం | పరిశుభ్రం | ప్రధానోపాధ్యాయులు | | విశ్రాంతి |

**3. కింది ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. తాతయ్య ఇంటికి చేరుకోగానే మనుమరాలు ఎలా కూర్చొని ఉంది ?

జ ......................................................................

2. మీనా ఎందుకు దిగాలుగా కూర్చొంది ?

జ ......................................................................

3. ప్రక్కింటి సాయి ఎలా ఉన్నాడు ?

జ ......................................................................

4. చక్కదనం ఎక్కడ ఉంది ?

జ ......................................................................

5. ఆరోగ్యం ఎక్కడ ఉంటుంది ?

జ ......................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**4. కింది ప్రశ్నలకు రెండు / మూడు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. మీనాకు బహుమతి ఎందుకు రాలేదు ?

జ ..........................................................................................

2. గోళ్లు పెంచడం వల్ల నష్టమేమి ?

జ ..........................................................................................

3. ఏమేమి శుభ్రంగా ఉంచుకోవాలి ?

జ ..........................................................................................

4. పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఏమవుతుంది ?

జ ..........................................................................................

@KTBS
NOT TO BE REPUBLISHED

**5. కింది ఖాళీలను పూరించండి.**

1. పరిసరాలు శుభ్రంగా లేకపోతే .................. ప్రబలుతాయి.
2. చాలామందికి .................. వచ్చాయని బడికి రాలేదు.
3. పెద్దవాళ్ళు ఎంతో .................. చెప్పుతారు.
4. ఇప్పటి నుండి తప్పకుండా మీ .................. పాటిస్తాను.
5. ఆరోగ్య వారోత్సవాల్లో ప్రక్కింటి .................. కి బహుమతి వచ్చింది.

6. **జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| 1. అందరూ నన్ను | వ్యక్తిగత శుభ్రతలోనే ఉంటుంది |
| 2. అందరూ సాయినే | బహుమతి వస్తుందా? |
| 3. ఆరోగ్యమంతా | కోప్పడ్డారు కూడా |
| 4. మా ప్రధానోపాధ్యాయులు | ఎగతాళి చేశారు |
| 5. ఆరోగ్యవారోత్సవాల్లో | మెచ్చుకుంటారు |

7. **అవును / కాదు రాయండి.**

1. ఆరోగ్య వారోత్సవాల్లో మీనాకు బహుమతి వచ్చింది [ ]
2. చక్కదనం అనేది వ్యక్తిగత శుభ్రతలోనే ఉంది [ ]
3. మీనా చింపిరి జుట్టు చూసి తోటిపిల్లలు మెచ్చుకున్నారు [ ]
4. పరిసరాలు శుభ్రంగా ఉంటే అంటువ్యాధులు ప్రబలుతాయి [ ]
5. ప్రతి ఆదివారం గోళ్లు కత్తిరించుకోవాలి [ ]

8. **కింది పదాలను మీ సొంత వాక్యాల్లో రాయండి.**

1. ఎగతాళి : ..........................................................
2. శుభ్రత : ..........................................................
3. చింపిరి జుట్టు: ..........................................................
4. సలహాలు : ..........................................................
5. పరిసరాలు : ..........................................................

© KTBS NOT TO BE REPUBLISHED

**9. సూచించినట్లు రాయండి.**

మాదిరి: చెత్తా - చెదారం

తల్లీ - ....................

అక్కా - ....................

అన్నా - ....................

పాలు - ....................

**10. కింది వాటికి బహువచనాలు రాయండి.**

మాదిరి: పశువు - పశువులు

నాయకుడు - ....................

సమవస్త్రం - ....................

సలహా - ....................

గోరు - ....................

**11. కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

మాదిరి: పరిశుభ్రం × అపరిశుభ్రం

ఆరోగ్యం ×

నలుపు ×

మంచిది ×

పెద్దవాళ్లు ×

**12. మీ దగ్గర్లోని ఇతర పాఠశాలలకు వెళ్లి, అక్కడి పరిసరాల శుభ్రత గురించి నివేదిక తయారు చేయండి.**

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED

# 4. పొడుపు కథలు

గోడ మీద బొమ్మ
గొలుసుల బొమ్మ
వచ్చిపోయే వారికి వడ్డించు బొమ్మ





కిట కిట తలుపులు
కిటారి తలుపులు
ఎప్పుడు మూసినా చప్పుడు కావు

@KTBS
NOT TO BE REPUBLISHED

అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
మా ఇంటికొచ్చింది
తైతక్కలాడింది





చెయ్యని కుండ
పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం
తియ్యగ ఉంటుంది

చిటారు కొమ్మన
మిఠాయి పొట్లం
పటాలమెప్పుడు
పక్కనే వుండు





భూమాతకు ముద్దుబిడ్డ
ఆకాశపు జున్నుగడ్డ
రాత్రివేళ రాచరికం
పగటివేళ పేదరికం



చాప చుట్టలేం
రూక లెంచలేం

**సమాధానాలు**

1. తేలు
2. కనురెప్పలు
3. మజ్జిగ కవ్వం
4. టెంకాయ
5. తేనెపట్టు
6. చంద్రుడు
7. ఆకాశం, చుక్కలు

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కింది పదాలను గట్టిగా చదవండి.**

| | | | |
|---|---|---|---|
| గోడ | బొమ్మ | వడ్డించు | చప్పుడు |
| తైతక్క | సున్నం | చిటారు | మిఠాయి |
| జున్ను | గడ్డ | చాప | రూక |

2. కఠిన పదాలకు అర్థాలు.

చప్పుడు = శబ్దం
చిటారు = చివర
పటాలం = గుంపు
తైతక్క = ఎగురుట
మిఠాయి = తీపి పదార్థం
రాచరికం = భోగభాగ్యాలు

3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. వచ్చిపోయే వారికి వడ్డించేది ఏది ?

జ ..............................................................................

2. ఎప్పుడు మూసినా చప్పుడు కానివి ఏవి ?

జ ..............................................................................

3. ఎప్పుడు పక్కనే ఉండే పటాలం ఏది ?

జ ..............................................................................

4. భూమాత ముద్దు బిడ్డ ఎవరు ?

జ ..............................................................................

5. ఎంచ లేని రూకలు ఏవి ?

జ ..............................................................................

4. కింది ఖాళీలను పూరించండి.

1. గోడమీద బొమ్మ ....................... బొమ్మ.
2. మా ఇంటి కొచ్చింది ....................... లాడింది.
3. చెయ్యని కుండ ....................... నీళ్ళు.
4. చిటారు కొమ్మన ....................... పొట్లం.
5. రాత్రివేళ రాచరికం ....................... పేదరికం.

©KTBS NOT TO BE REPUBLISHED

**5. జతపరచండి.**

| అ | ఆ | |
|---|---|---|
| 1. కిటకిట | పెరిగింది | [ ] |
| 2. అడవిలో | కుండ | [ ] |
| 3. చెయ్యని | ఎంచలేం | [ ] |
| 4. ఆకాశం | తలుపులు | [ ] |
| 5. రూకలు | జున్నుగడ్డ | [ ] |

**6. కింది పదాలను మీ సొంత వాక్యాలల్ రాయండి.**

1. బొమ్మ : ..........................................................................
2. వడ్డించు : ..........................................................................
3. ఇల్లు : ..........................................................................
4. సున్నం : ..........................................................................
5. పటాలం : ..........................................................................
6. ముద్దుబిడ్డ : ..........................................................................
7. పేదరికం : ..........................................................................

**7. కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

మాదిరి: మీద × కింద

తియ్యని ×

వచ్చింది ×

రాచరికం ×

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED

# 5. ఉపకారం గేయకథ

I1R2E6

అనగనగా అడవిలోన
అందమైన చెట్ల నడుమ
కాకమ్మ గువ్వమ్మ
కలిసిమెలసి ఉండెను

ఒక్కరోజు గాలివాన
హోరులోన గువ్వమ్మ
కట్టినగూడు కూలిపోయె
కుమిలి కుమిలి ఏడ్చి తాను



NOT TO BE REPUBLISHED ©KTBS

గువ్వమ్మ ఎగిరిపోయి
పిల్లా పాపల తోడ
కాకమ్మ గూడు చేరె
వద్దు వద్దు పొమ్మంటూ

తరిమికొట్టె కాకమ్మ
జడివానలు కురవంగా
హోరుగాలి వీచంగా
కాకమ్మ గూడు కాస్తా



కూలిపోయె, కుమిలి ఏడ్చె
పిల్లా పాపల తోడ
గువ్వమ్మ గూడు చేర
కష్టకాలమందు తనను

కాచని నేస్తాన్ని చూసి
అపకారికి ఉపకారమె
గొప్పమేలని తలచి
కాకమ్మను గువ్వమ్మ

ఇంటిలోకి పిలుచుకుంది
ఆపదలో ఆదుకుంది.

# అభ్యాసాలు

**1. కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| గువ్వమ్మ | ఏడ్చె | తరిమికొట్టె | జడివానలు |
| కష్టకాలం | అపకారం | ఉపకారం | ఆపద |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

కూలిపోయె = పడిపోయె

తరిమికొట్టు = వెళ్లగొట్టు

కాచుట = కాపాడుట

నేస్తం = స్నేహితుడు

అపకారి = చెడ్డ చేసేవాడు

© KTBS NOT TO BE REPUBLISHED

**3. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులు రాయండి.**

1. అడవిలో ఎవరెవరు కలిసి ఉండేవారు ?

జ ..............................................................................

2. గువ్వమ్మ ఎందుకు ఏడ్చింది ?

జ ..............................................................................

3. గువ్వమ్మ గూటికి ఎవరు వచ్చారు ?

జ ..............................................................................

4. కష్టకాలంలో గువ్వమ్మ కాకిని ఎలా ఆదుకుంది ?

జ ..............................................................................

**4. కింది ఖాళీలను సరైన పదం ఎన్నుకొని నింపండి.**

( ఆపదలో, కలిసిమెలసి, ఉపకారమె )

1. కాకమ్మ, గువ్వమ్మ ...................... ఉండెను.
2. అపకారికి ...................... గొప్పమేలు.
3. గువ్వమ్మ ...................... ఆదుకుంది.

**5. కింది వాటిని జతపరచండి.**

| అ | ఆ | |
|---|---|---|
| 1. గాలి | మెలసి | ( ) |
| 2. పిల్లా | కట్టెను | ( ) |
| 3. కలసి | పోయెను | ( ) |
| 4. గూడు | పాపలు | ( ) |
| 5. కూలి | వాన | ( ) |

©KTBS NOT TO BE REPUBLISHED

**6. కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. కుమిలి కుమిలి

...........................................................................

2. పిల్లా పాపలు

...........................................................................

3. వద్దు వద్దు

...........................................................................

4. ఆదుకొనుట

...........................................................................

**7. కింది గళ్లల్లోని అక్షరాల సాయంతో పక్షుల పేర్లను వెతికి రాయండి.**

ఉదా: నెమలి

| | | | |
|---|---|---|---|
| కా | వు | లి | చ్చు |
| మ | పి | క | కి |
| పా | నె | లు | ల |
| యి | కో | రం | చి |

1. .......................
2. .......................
3. .......................
4. .......................
5. .......................

**8. కింది పదాలకు వ్యతిరేక పదాలను రాయండి.**

కష్టం ×

అపకారం ×

మేలు ×

**9. ఉపాధ్యాయులకు సూచనలు.**

ఇలాంటి మరికొన్ని గేయకథలను వినిపించండి.

కాకి - గువ్వ బొమ్మలు గీయించండి.

కాకమ్మ - గువ్వమ్మల్లాగా పిల్లలతో మాట్లాడించండి.

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED

# 6. ఉత్తమ జంతువు

అడవి అంతా సందడిగావుంది. 'ఉత్తమ జంతువు' పోటీ జరుగుతోంది. పక్క అడవి నుంచి న్యాయమూర్తుల బృందం ఉత్తమ జంతువును ఎంపిక చేయడానికి వచ్చింది. జంతువులన్నీ గుంపులు గుంపులుగా చేరాయి. న్యాయమూర్తులైన సింహం, ఎలుగు బంటు, నక్క సిద్ధంగా ఉన్నాయి.



నెమలి తన అందమైన, ధగధగ మెరిసే రంగు రంగుల పురి విప్పింది. యువ సింహం రాజసం ఒలకబోస్తూ మెల్లగా నడచి వచ్చింది. నక్క మిగతా జంతువుల వైపు అసూయగా చూసింది. ఉడుత మెరుస్తున్న తన ముందు పళ్ళను గోళ్లతో తట్టింది. పులి నిర్లక్ష్యంగా నడచి వెళ్లి ముందు వరుసలో కూర్చుంది. రామచిలుక కొమ్మమీద వాలింది. పోటీ మొదలైంది.



© KTBS NOT TO BE REPUBLISHED

యువ సింహం లేచి నిలబడింది. ''నన్ను, నాబంగారు శరీరాన్ని చూడండి. నేను అందగాణ్ణి మాత్రమే కాదు. శక్తిమంతుణ్ణి కూడా! త్వరలోనే ఈ అడవికి కాబోయే రాజును. అందుచేత నేనే ఉత్తమ జంతువును'' అంది.

తర్వాత నెమలి తన పురివిప్పుతూ వచ్చింది. ''నన్ను చూడండి, నేనెంత సుందరంగా సౌమ్యంగా ఉన్నానో.... అందుచేత నేనే ఎన్నికవుతాను'' అంది నెమలి.

పెద్దపులి కోపంగా అందరి వైపు చూసింది. ''మూర్ఖుల్లారా! ఎప్పుడూ నేనే మొదటి స్థానంలో ఉంటాను. నేను ఎంత గొప్పవాడినో మీకు తెలియదా? మీరు ఇచ్చే బహుమతిని, నాకు సేవకుడితో పంపి ఉండవలసింది'' అంది.

నక్క లేచి నిలబడి గొంతు విప్పింది.''నిజం చెప్పాలంటే పోటీ అవసరమే లేదు. నేను అందమైనవాడిని కాక పోవచ్చు. కాని చాలా తెలివైన వాడిని, చురుకైన వాడిని'' అంది.

''నా నవ్వు వినండి!'' అంటూ హైనా గర్వంగా తన ఛాతీని విరుచుకుంది. తెరలు తెరలుగా నవ్వసాగింది. న్యాయమూర్తి నక్క చెవులు మూసుకుంది. అపుడు రామచిలుక లేచి నిలబడింది.

'ఓ సుందరీ'.... న్యాయమూర్తి నక్క ఇంకా ఏమీ వినే స్థితిలో లేదు. నీకు సొంతంగా ఏమీరాదా! ఎవరో వల్లించిన మాటలను మళ్లీ మళ్లీ చెబుతావేం"? అనిహైనా అరచింది. రామచిలుక మరేం అనలేక కూచుంది.

చివరగా ఉడుత లేచి నిలబడింది. ''మెరిసే నా ఒంటిరంగు, అందమైన పళ్ళు చూడండి. ఏదేమైనా నేనే ఉత్తమమైనదాన్ని అనుకోండి''. పోటీ కార్యక్రమం ముగిసింది. న్యాయమూర్తి సింహం లేచి నిలబడింది.

''మిత్రులారా! న్యాయమూర్తుల బృందం ఆశ్చర్యం కలిగించే నిర్ణయం తీసుకుంది. ఈ పోటీలో పాల్గొనక పోయినా ఉత్తమ బహుమతికి తగిన ఒకరిని ఎంపిక చేసింది. మర్యాదకు మారుపేరైన ఆ జంతువు ఈ పోటీలో పాల్గొనలేదు. తన ఆహారం కోసం ఇతరు లెవరినీ చంపే లక్షణం అతనిలో లేదు. అంతేకాదు శాఖాహారి కూడా. అన్నింటికీ మించి గొప్ప జ్ఞాపక శక్తి అతని సొంతం. ఎవరి

© KTBS NOT TO BE REPUBLISHED

పట్లా ద్వేషం లేని వాడు. అలాంటి గజరాజును ముందుకు వచ్చి ఈ ఉత్తమ జంతువు బహుమతిని అందుకోవలసినదిగా కోరుతున్నాం'' అని ప్రకటించింది సింహం.

ఏనుగు ఈ మాటలు విని చాలా బిడియ పడింది. గుంపు వెనుక నక్కి నిలుచుంది. మిగతా జంతుమిత్రులు ముందుకు వెళ్లమని తోశాయి. ఏనుగు అయిష్టంగానే సిగ్గు పడుతూ, ముందుకు వచ్చింది. ''ఉత్తమ జంతువు'' బహుమతిని గెల్చుకున్న ఏనుగును జంతువులన్నీ అభినందించాయి.

@KTRS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు**

| | | | |
|---|---|---|---|
| సందడి | న్యాయమూర్తులు | బృందం | సిద్ధం |
| నిర్లక్ష్యం | అభినందన | సౌమ్యం | ఆశ్చర్యం |
| నిర్ణయం | లక్షణం | జ్ఞాపక శక్తి, | అయిష్టం |
| బహుమతి | ప్రకటన | ద్వేషం | ఎంపిక |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

సిద్ధం = తయారు

అసూయ = ఓర్వలేని తనం

సాధన = నేర్చుకొనుట

ఎంపిక = ఎన్నుకోవడం

**3. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. అడవి అంతా .................. గా ఉంది.

2. యువసింహం .................. ఒలక బోస్తూమెల్లగా నడచి వచ్చింది.

3. పెద్దపులి .................. అందరివైపు చూసింది.

4. న్యాయమూర్తుల బృందం .................. కలిగించే.................. తీసుకుంది.

5. గుంపుల .................. .................. నిలుచుంది.

6. ఏనుగును జంతువులన్నీ ...................

**4. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. పోటీలు ఎందుకు జరుగుతున్నాయి ?
2. పోటీలో ఏఏ జంతువులు పాల్గొన్నాయి ?
3. నెమలి ఎలా వుంది ?
4. నక్క మిగతా జంతువులను ఎలా చూసింది ?
5. యువ సింహం ఎలా పోటీలో పాల్గొంది ?
6. పెద్దపులి ఏమని పలికింది ?
7. ఉత్తమ జంతువుగా ఎవరు ఎన్నికయ్యారు ?

**5. పాఠం చదివి, అందులో కింది ఒత్తులు గల పదాలను గుర్తించి రాయండి.**

| ్ద | ్శ | ్వ | ్చ |
|---|---|---|---|
| ____ | ____ | ____ | ____ |
| ____ | ____ | ____ | ____ |

@KTBS NOT TO BE REPUBLISHED

6. **కింది పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

సిద్ధం

రాజసం

సాధన

కోపం

మర్యాద

అభినందన

7. **వ్యతిరేక పదాలు రాయండి.**

కోపం ×

న్యాయం ×

మర్యాద ×

శాకాహారి ×

ఇష్టం ×

నవ్వు ×

8. **లింగాలు మార్చండి.**

ఉత్తముడు -

అందగాడు -

శక్తిమంతుడు -

తెలివైనది -

@KTBS
NOT TO BE REPUBLISHED

9. **వచనాలు మార్చండి.**

జంతువులు -

న్యాయమూర్తులు -

మిత్రులు -

గుంపులు -

10. **సరి / తప్పులు గుర్తించి రాయండి.**

1. ఊరంతా సందడిగా ఉంది. ( )
2. పక్క అడవి నుండి న్యాయమూర్తుల బృందం వచ్చింది. ( )
3. రామచిలుక మరేం అనలేక నిలుచుండి పోయింది. ( )
4. గజరాజుకు 'ఉత్తమ జంతువు' బహుమతి ఇచ్చారు. ( )

✤✤✤✤✤

© KTBS NOT TO BE REPUBLISHED



# 7. నీతి పద్యాలు

K6W3P3

1. గంగిగోవుపాలు గరిటెడైనను చాలు !
కడివెడైన నేమి ఖరము పాలు ?
ప్రీతిగల్గు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ !

2. ఎలుగుతోలు తెచ్చి ఏడాది వుతికినా
నలుపు నలుపేగాని తెలుపుకాదు
కొయ్య బొమ్మను తెచ్చి కొట్టినా పలుకునా?
విశ్వదాభిరామ వినురవేమ !

3. అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ !

4. బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?
బలవంతమైన సర్పము
చలిచీమల చేత జిక్కి చావదె సుమతీ!

5. ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడె బంధువులు వత్తు రది యెట్లన్నన్
తెప్పలుగ చెరువు నిండిన
కప్పలు పదివేలు చేరు కదరా సుమతీ!

NOT TO BE REPUBLISHED @KTBS

భావం:

1. ఓ వేమ! మంచి ఆవుపాలు కొంచెమైనను మేలు, తాగి తృప్తి పడవచ్చు. కాని కడవనిండా గాడిద పాలు ఉన్నా తాగగలమా? అంటే అవి మనకు ఉపయోగపడవు. అలాగే ప్రేమతో పెట్టిన భోజనం కొద్దిగా అయినా చాలు. మనసారా ప్రీతిగా పెట్టని భోజనం ఎంతైనా తృప్తినివ్వదు

2. ఓ వేమ! నల్లగా ఉండే ఎలుగు బంటి చర్మాన్ని సంవత్సరంపాటు ఉతికినా దాని నలుపుపోయి తెల్లగా మారదు. అలాగే ప్రాణంలేని కొయ్య బొమ్మను ఎంత కొట్టినా అది వులుకదు, పలకదు. ఇలాంటి పనులు చేయడం తెలివితక్కువ.

3. చేతకానివాడు ఎప్పుడూ గొప్పలు చెప్తుంటాడు. మంచి వాడు పదిమందికి సంతోషం కలిగించేలా మాట్లాడుతాడు. కంచు పెద్దశబ్దం చేస్తూ మోగుతుంది. కాని విలువైన బంగారం మాత్రం సద్దు చెయ్యదు. అలాగే కోతలరాయుళ్ల మాటలవల్ల ఎవరికీ మేలు జరుగదు.

4. మాకు కొండంత బలంవుంది. ఈ ప్రపంచంలో మాకు సరిసాటి ఎవ్వరూ లేరన్న ధీమాతో కొందరు గర్వంగా మాట్లాడుతుంటారు. కాని ఆ మాట నిజం కాదు. అది వొట్టి నీటిమూట. అనగా నిలబడదు. పాము ఎంతో బలమైనది కావచ్చు, కాని వేలకొద్దీ చీమలు చుట్టుముట్టితే, ఆ పాము ఏం చేస్తుంది? చచ్చిపోతుంది, అంతే. గర్వం ఎవ్వరికీ ఏమాత్రమూ పనికిరాదు.

5. చెరువునిండా నీళ్ళు నిండితే అది కళకళలాడుతూవుంటుంది. అప్పుడు వేలకొద్దీ కప్పలు వచ్చి చెరువులో పడతాయి. అట్లే మనం సిరిసంపదలతో ఆనందంగా వుంటే ఎక్కడెక్కడి బంధువులు వచ్చి మన ఇంట్లో మకాం వేస్తారు. మనం ధనం పోగొట్టుకొంటే, అప్పుడు అందరూ మనల్ని విడిచి పెట్టి పోతారు. అంటే ఈ ప్రపంచంలో ధనానికే విలువా, మర్యాదనూ.

NOT TO BE REPUBLISHED ©KTBS

# అభ్యాసాలు

**1. కింది పదాలను గట్టిగా చదవండి.**

| | | | |
|---|---|---|---|
| ఖరము | అల్పుడు | మ్రోగునట్లు | పట్టైడైనను |
| ఆడంబరం | నిగ్రహించి | విశ్వదాభిరామ | సజ్జనుడు |
| సర్పము | వినురవేమ | చల్లగా | తెప్పలు |

**2. కఠినపదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| ఖరము | = | గాడిద |
| ఎలుగు | = | ఎలుగుబంటి |
| ఏడాది | = | సంవత్సరం |
| కొయ్య | = | చెక్క |
| అల్పుడు | = | చేతకానివాడు |
| సజ్జనుడు | = | మంచివాడు |
| ఆడంబరం | = | గొప్పలు చెప్పుకొనుట |
| మ్రోగు | = | శబ్దంచేయు |
| కనకం | = | బంగారం |
| పలువురితో | = | చాలామందితో |
| సర్పం | = | పాము |
| నిగ్రహించి | = | ధీమాగా, గర్వంగా |
| తెప్పలుగ | = | నిండుగా, ఎక్కువగా |

NOT TO BE REPUBLISHED @KTBS

**3. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ప్రీతి కలిగిన కూడు ఎంత ఉండాలి ?

...................................................................................

2. కొయ్యబొమ్మను కొట్టితే పలుకునా ?

...................................................................................

3. సజ్జనుని పలుకు ఎలా ఉంటుంది ?

...................................................................................

4. చలి చీమలు దేనిని చంపుతాయి ?

...................................................................................

5. ఎప్పుడు బంధువులు వస్తారు ?

...................................................................................

6. చెరువు నిండినపుడు ఏమి చేరుతాయి ?

...................................................................................

**4. కింది ఖాళీలను నింపండి.**

1. గంగిగోవు పాలు ...................... చాలు.
2. ఎలుగు తోలు తెచ్చి ...................... వుతికినా.
3. కంచు మ్రోగునట్లు ...................... మ్రోగునా?
4. ఎప్పుడు సంపద కలిగిన నప్పుడె ...................... వత్తురు.

@KTBS NOT TO BE REPUBLISHED

**5. కింది వాటికి వ్యతిరేకపదాలు రాయండి.**

1. నలుపు ×
2. ఆడంబరం ×
3. సజ్జనుడు ×
4. చల్లగా ×
5. బలవంతుడు ×

**6. వచనాల్ని మార్చి రాయండి.**

1. కొయ్య -
2. కప్ప -
3. చీమలు -
4. బొమ్మ -
5. గోవులు -

**7. కింది పదాలను మీ సొంత వాక్యాల్లో రాయండి.**

1. ప్రీతి

..........................................................................

2. కొయ్యబొమ్మ

..........................................................................

3. సజ్జనుడు

..........................................................................

4. సంపద

..........................................................................

@KTBS
NOT TO BE REPUBLISHED

**8. కింది పదాల్లోని అక్షరాల్ని సరైన విధంగా రాయండి.**

మాదిరి: మురఖ - ఖరము

1. లుగువ -
2. నుంజ్జసడు -
3. నకంబుక -
4. ముర్పస -

**9. కింది గుండ్రని చిత్రాన్ని చూసి, అందులోని పదాలు రాయండి.**

మాదిరి : గొప్పలు




1. ....................
2. ....................
3. ....................

**10. ఉపాధ్యాయులకు సూచనలు.**

మరికొన్ని నీతిపద్యాలను పిల్లలకు వినిపించండి. వాటి అర్థం వివరించండి.

✤✤✤✤✤

NOT TO BE REPUBLISHED @KTBS

# 8. కంప్యూటర్

ఆధునిక యుగంలో విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి నిలువుటద్దంగా నిలిచింది కంప్యూటర్ అనబడే గణకయంత్రం. గణనను అతివేగంగా నిర్వహించే ఎలక్ట్రానిక్ సాధనం కంప్యూటర్. కంప్యూటర్‌ను కనుగొన్న మహాశయుడు చార్లెస్ బాబ్బేజి.

కంప్యూటర్‌లో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లు ఉంటాయి. హార్డ్‌వేర్ అంటే కంప్యూటర్ పరికరాలు. అవి;



@KTBS NOT TO BE REPUBLISHED

1. మానిటర్ లేక స్క్రీన్: దీనిని అక్షరాలు, అంకెలు, చిత్రాల ద్వారా సమాచారం అందించేందుకు ఉపయోగిస్తారు.
2. సి. పి. యు. (సెంట్రల్ ప్రోసెసింగ్ యూనిట్): ఇది కంప్యూటర్‌కు గుండె, మెదడులా పని చేస్తుంది.
3. మౌసు: సమాచారాన్ని బాణపు గుర్తుతో సూచించేందుకు, సమాచారాన్ని ఎంపిక చేయడానికి దీనిని ఉపయోగిస్తారు.
4. కీ-బోర్డు: ఇది కంప్యూటర్‌కు ఆదేశాలను అందించే ఉపకరణం.

సాఫ్ట్‌వేర్ అంటే కంప్యూటర్ పని చేయడానికి కావలసిన పద్ధతిని తెలిపేది. కంప్యూటర్‌లో డేటాను నిలువుచేయవచ్చు. దానిని ఎప్పుడైనా వెనక్కు తీసుకోవచ్చు. ఇది అతి వేగంగా, చాలా ఖచ్చితంగా, ఫలితాన్ని ఇస్తుంది. కంప్యూటర్లను ఉపయోగించి ప్రస్తుతం ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. కూడికలు, తీసివేతలు, గుణాకారాలు, భాగహారాలు గల లెక్కలను చాలా వేగంగా చేయవచ్చు.

కంప్యూటర్ల ద్వారా వాతావరణ పరిస్థితులను, విమాన, రైలు, బస్సులకు సంబంధించిన రిజర్వేషన్లు చేసుకోవచ్చు. అంతే కాకుండా ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో పూర్తిగా కంప్యూటరీకరణ జరిగింది. ఇందువల్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అపరిమితమైన దత్తాంశ వివరాలను అవసరమైనపుడు వాడుకోవడానికి వీలుగా భద్రపరచి ఉంచుతుంది.

నేడు అన్ని రంగాల్లోనూ కంప్యూటర్లను వాడుతున్నారు. కర్మాగారాల్లో పనులను సమన్వయం చేస్తుంది. అమెరికా వంటి దేశాల్లో కంప్యూటర్ల ద్వారా విద్యాబోధన జరుగుతోంది. వైద్యరంగంలో కూడా వీటిని విరివిగా ఉపయోగిస్తున్నారు. మామూలు ఎక్సరేలు చూడలేని శరీరభాగాలను కంప్యూటర్ ఉపయోగించి స్కానింగ్ పద్ధతి ద్వారా వైద్యులు పరీక్షిస్తున్నారు. అనేక రకాలైన శస్త్రచికిత్సలను కూడా ఈ కంప్యూటర్ల సహాయంతోనే చేస్తున్నారు.

భావి భారత పౌరులైన విద్యార్థులందరూ కంప్యూటర్ విద్య ఆవశ్యకతను గుర్తించి, దాన్ని తప్పక అభ్యసించాలి. సమాచార విప్లవానికి వెన్నెముకగా నిలుస్తున్న కంప్యూటర్ రంగంలో మనమందరం అభివృద్ధి సాధిద్దాం.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

| | | | |
|---|---|---|---|
| ఆధునిక | యుగం | విజ్ఞానశాస్త్రం | కంప్యూటర్ |
| హార్డ్‌వేర్ | గణకయంత్రం | ఎలక్ట్రానిక్ | సాధనం |
| సాఫ్ట్‌వేర్ | డేటా | ప్రస్తుతం | రిజర్వేషన్ |
| కర్మాగారం | విద్యాబోధన | వైద్యరంగం | స్కానింగ్ |
| శస్త్రచికిత్స | ఆవశ్యకత | అభ్యసించుట | |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

ఆధునిక = కొత్త

సాఫ్ట్ = మృదువైన

ఉపకరణం = సాధనం

ఆవశ్యకత = అవసరం

**3. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. హార్డ్ అంటే ........................ పరికరాలు.
2. కంప్యూటర్ లో ........................ ను నిల్వ చేయవచ్చు.
3. ........................ రంగంలో కూడా కంప్యూటర్లను విరివిగా ఉపయోగిస్తారు.
4. అనేక రకాలైన ........................ లను కంప్యూటర్ల సహాయంతోనే చేస్తున్నారు.

@KTBS NOT TO BE REPUBLISHED

**4. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కంప్యూటర్‌ను కనుగొన్నది ఎవరు ?
2. హార్డ్‌వేర్ అనగానేమి ?
3. కంప్యూటర్ లోని పరికరాలు ఏవి ?
4. సి. పి. యు. చేసే పని ఏమిటి ?
5. మౌసు ఏం చేస్తుందో తెల్పండి.
6. కంప్యూటర్‌కు ఆదేశాలను అందించే ఉపకరణ మేది ?
7. సాఫ్ట్‌వేర్ అనగానేమి ?
8. కంప్యూటర్ ఎలా పనిచేస్తుంది ?
9. కంప్యూటర్ ద్వారా ఏమేమి తెలుసుకోవచ్చు?

**5. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కంప్యూటర్లను వైద్యరంగంలో ఎలా ఉపయోగిస్తున్నారో తెలుపండి.
2. కంప్యూటర్ల ఉపయోగాలను తెలుపండి.

**6. జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| 1. సి.పి.యు. | ఆదేశాలను అందించడం |
| 2. మౌసు | హృదయం |
| 3. కీ బోర్డు | సమాచారాన్ని ఎంపిక చేయడం |

**7. కింది పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

వేగం, పరికరం, ఆదేశం, ఫలితం, సహాయం, అభివృద్ధి

**8. వ్యతిరేక పదాలను రాయండి.**

1. వేగం ×
2. అవసరం ×
3. పరిమితం ×
4. నేడు ×

@KTBS
NOT TO BE REPUBLISHED

**9. సరి / తప్పులను గుర్తించండి.**

1. సాఫ్ట్‌వేర్ అంటే కంప్యూటర్ పరికరాలు. ( )
2. కంప్యూటర్ లో డేటాను నిల్వచేయవచ్చు. ( )
3. విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఆవశ్యకత లేదు. ( )

**10. కంప్యూటర్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకోండి.**

✤✤✤✤✤

# 9. వన్య సంరక్షణ

( రవి, శ్రీను అన్నదమ్ములు. అనిత వాళ్ళ చెల్లెలు )

రవి : తమ్ముడూ! ఈ రోజు బడిలో మీరు ఏం చేశారు?

శ్రీను : మా పాఠశాలలో 'వన్యసంరక్షణా సమితి' వారు సమావేశం ఏర్పాటు చేశారు. కాలుష్యంవల్ల అనారోగ్యం ఎలా వస్తుందో చెప్పారు. కాలుష్యం నివారించడానికి చెట్లు పెంచాలన్నారు.

అనిత : అవును! నేను కూడా విన్నాను. చెట్లు లేకపోవడం వల్ల గాలిలో తేమ తక్కువై వేడి ఎక్కువవుతుంది. దీనికి మనుషులే కారణం అని చెప్పారు. అది అర్థమయ్యేట్లు చెప్తావా?

రవి : అలాగే చెల్లి! జనాభా పెరిగే కొద్దీ ఇళ్ళకోసం చెట్లను నరుకుతున్నారు. పరిశ్రమలు స్థాపించడానికి అడవుల్ని కొట్టి వేస్తున్నారు.



అనిత : మన చుట్టుపక్కల్లో చెట్లున్నాయి గదా! మన చుట్టూ పర్యావరణం వుంటుందా!

NOT TO BE REPUBLISHED @KTBS

రవి : మన చుట్టూనే కాకుండా, స్థలమున్న చోటల్లా చెట్లు వుండాలి. చెట్ల మధ్యన ఇల్లు వుంటే ప్రాణవాయువు బాగా లభిస్తుంది.

శ్రీను : మన ఊరిలో చింత చెట్లు, వేపచెట్లు, మామిడి చెట్లు మాత్రమే ఉన్నాయి. ఇంకా ఏమేమి చెట్లుంటాయి అన్నయ్యా?

రవి : అడవుల్లో ఎన్నోరకాల చెట్లుంటాయి. వాటిలో కానుగ, రావి, మద్ది, మర్రి, వెదురు, తుమ్మ, మోదుగ లాంటి పెద్ద పెద్ద చెట్లు, ముండ్ల పొదలు చాలా వున్నాయి.

అనిత : అడవుల్లో సింహం, చిరుత, పెద్దపులి లాంటి క్రూర జంతువులు వుంటాయట కదా! చిన్నజంతువులు వుండవా? చిన్న జంతువుల్ని చంపకుండా కాపాడుకోవాలి. జంతువుల, పక్షుల పట్ల దయ చూపాలని విన్నాను. నిజమేనా?



రవి : అవును. పెద్ద జంతువులతో పాటు జింకలు, చిరుతలు, కోతులు, పాములు ఎన్నోరకాల పురుగూ పుట్రా వుంటాయి. వీటిని కాపాడుకోవాలి. అవి పర్యావరణానికి మేలు చేస్తాయి. ఒక వేళ వృక్షాల్ని కొట్టేస్తే, అడవి జంతువులు పల్లెల మీద పడి మనుషులకు కీడు కలిగిస్తాయి.

అనిత : అమ్మో! అడవి జంతువులు మన మీద పడితే ఎంత ప్రమాదం!

© KTBS NOT TO BE REPUBLISHED

రవి : అవును! చాలా ప్రమాదం. అవి గ్రామాల మీదికి రాకుండా వుండాలంటే మనం అడవుల్ని నరికి వేయకూడదు.

శ్రీను : అన్నయ్యా చెట్ల వల్ల ఇంకా ఎలాంటి లాభాలున్నాయి?

రవి : చెట్లవల్ల చాలా లాభాలు వున్నాయి. అవి మనకు ప్రాణవాయువును అందిస్తాయి. మేఘాలను చల్లబరుస్తాయి. వానలు కురిసేటట్లు చేస్తాయి. సారవంతమైన మట్టిని కొట్టుకొని పోకుండా అడ్డుపడుతాయి. అందువల్ల అడవుల్ని రక్షించుకోవాలి.

అనిత : మనం తినే ఆహారం మొక్కలనుంచి, చెట్లనుంచి దొరుకుతుంది కదా? చెట్ల నుంచి ఇంకా ఏమేమి దొరుకుతాయి?

రవి : అవును. చెట్లనుంచి ఆహారంతోపాటు కలప, వంటచెరకు, వెదురు, చింతపండు, కుంకుళ్ళు, లక్క, తేనె, పండ్లు, దుంపలు, మూలికలు, మొదలైనవి కూడా దొరుకుతాయి. వీటిపై ఆధారపడి ఎందరో బతుకుతున్నారు.

శ్రీను : ఇవన్నీ వింటుంటే అడవుల వల్ల చాలా ప్రయోజనాలున్నాయని తెలుస్తుంది.

రవి : అవును! అందుకే మన ప్రభుత్వం అడవులను కాపాడుకోవడంతో పాటు, సామాజిక అడవులను పెంచాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, చెట్లను రక్షించాలని కూడా ప్రచారం చేస్తోంది. మన ఆరోగ్యం కోసం, పర్యావరణాన్ని రక్షించుకోవడానికి చెట్లను బాగా పెంచాలి. అప్పుడే మనమంతా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించ గలుగుతాం.

శ్రీను : అన్నయ్యా! అలాగయితే మనం ప్రతి పుట్టిన రోజుకూ ఒక మొక్కను
అనిత నాటి, చెట్లను పెంచుతామని ప్రమాణం చేద్దాం. ఈ విషయాన్ని మా బడిలోని పిల్లలందరికీ చెప్పి, వారితో కూడా మొక్కలను నాటించడానికి ప్రయత్నిద్దాం.

రవి : చాలా సంతోషం, సరే! భోజనానికి వెళదాం పదండి.

© KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

**1. కింది నినాదాలు నేర్చుకోండి.**

1. పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు
2. చెట్లు పెంచండి - పర్యావరణం కాపాడండి
3. ఇంటికో చెట్టు - ఊరికో వనం

**2. కఠిన పదాలకు అర్థాలు.**

1. సంరక్షణ = కాపాడడం
2. కాలుష్యం = మురికి, మాలిన్యం
3. కృషి = పని, ప్రయత్నం
4. వృక్షాలు = చెట్లు

**3. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. జనాభా పెరిగే కొద్దీ .................. చెట్లను..................
2. పరిశ్రమలు స్థాపించడానికి .................. కొట్టివేస్తున్నారు.
3. చెట్ల మధ్యన .................. ఉండాలి.
4. చెట్లు మనం పీల్చుకొనే .................. అందిస్తాయి.

**4. కింది పట్టికలోని పదాలతో వాక్యాల్ని రాయండి.**

| | | |
|---|---|---|
| | ప్రాణవాయువును | చల్ల బరుస్తాయి |
| | మేఘాలను | చేస్తాయి |
| చెట్లు | వర్షం పడేటట్లు | కాపాడుతాయి |
| | వరదలు రాకుండా | అందిస్తాయి |

©KTBS NOT TO BE REPUBLISHED

**5. కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో జవాబు రాయండి.**

1. వన్య సంరక్షణాసమితివారు ఏమి కలుషితమవుతున్నాయని అన్నారు?
2. అడవులను ఎందుకు కొట్టివేస్తున్నారు ?
3. పరిసరాల కాలుష్యానికి కారకులు ఎవరు ?
4. గాలి కలుషితం కావడంవల్ల ఏమి జరుగుతుంది ?
5. పర్యావరణం ఎప్పుడు బాగుంటుంది ?
6. చెట్లనుండి మనకు ఏమేమి లభిస్తాయి ?
7. శ్రీను, అనిత ఏమని ప్రమాణం చేశారు ?

**6. పూలు, పండ్లు, మూలికలు, కలపను ఇచ్చే చెట్ల పేర్లు పట్టికలో రాయండి.**

| పూలు | పండ్లు | మూలికలు | కలప |
|---|---|---|---|
| ……… | ……… | ……… | ……… |
| ……… | ……… | ……… | ……… |
| ……… | ……… | ……… | ……… |
| ……… | ……… | ……… | ……… |

@KTBS NOT TO BE REPUBLISHED

**7. కింది పదాలను సరియైన చోట గుర్తించి రాయండి.**

రవి, అనిత, శ్రీను, చెట్లు, చెల్లి, ఉపాధ్యాయుడు, ఇల్లు, బడి, తమ్ముడు, అన్నయ్య, అమ్మ.

| స్త్రీ లింగం | పుం లింగం | నపుంసక లింగం |
|---|---|---|
| ………… | ………… | ………… |
| ………… | ………… | ………… |
| ………… | ………… | ………… |
| ………… | ………… | ………… |

**8. కింది ప్రశ్నలకు 3 లేదా 4 వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. పర్యావరణ పరిరక్షణకు ఏం చేయాలి ?
2. అడవుల వల్ల లాభాలేమిటి ?
3. మన ప్రభుత్వం వన్యసంరక్షణ గురించి ఎలాంటి ప్రచారం చేస్తోంది?
4. కొన్ని చిన్న, పెద్దజంతువుల పేర్లు రాయండి.
5. నేల, గాలి, నీరు కలుషితం కాకుండా మనం ఏమి చేయాలి ?

**9. మామిడి చెట్టు గురించి నాలుగు వాక్యాలు రాయండి.**

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

@KTBS
NOT TO BE REPUBLISHED

✤✤✤✤✤